విలేకరులు కావలెను

మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

వివరాలకు సంప్రదించండి

సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493



RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

శనివారం, నవంబర్ 30 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 54




## ఇందిరమ్మ ఇళ్లపై

# సీఎం రేవంత్ సమీక్ష !

/హైదరాబాద్, నవంబర్ 29:ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అధికారులతో సమావేశ మయ్యా రు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శి తో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశిం చారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మిం చుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవస రమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,



- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

## తెలంగాణ రాష్ట్ర సమితికి

# జన్మస్థలం కరీంనగర్

కరీంనగర్, నవంబర్ 29: తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం

వివరాలు 2లో

## ఎట్టి పరిస్థితుల్లోనూ

# అందరం ఐక్యంగా ఉండాలి

- పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, నవంబర్ 29: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన

వివరాలు 2లో

## మండలి ఎన్నికలకు

# రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ




# పెరిగిన చలి తీవ్రత

- న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు




/హైదరాబాద్, నవంబర్ 29: రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9,

వివరాలు 2లో

## రాష్ట్రవ్యాప్తంగా

# దీక్షా దివస్ సక్సెస్

- సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు



## ప్రారంభానికి సిద్ధమైన

# చర్లపల్లి రైల్వే స్టేషన్

- రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి
- 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..



హైదరాబాద్, నవంబర్ 29: అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్,

వివరాలు 2లో

# పెద్దపులి దాడిలో మహిళ మృతి



ఆసిఫాబాద్, నవంబర్ 29: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధవులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు

వివరాలు 2లో

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
శనివారం, నవంబర్ 30 2024

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

హైదరాబాద్, నవంబర్ 29: గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, నవంబర్ 29: బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

## పెరిగిన చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

## పెద్దపులి దాడిలో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు.

## తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

(మొదటి పేజీ తరువాయి)

ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

/హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ.




## రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

- సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు



/హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ములుగులో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

ములుగు, నవంబర్ 29: ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.


## కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29: కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.



మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
శనివారం, నవంబర్ 30 2024

# లకావత్ వెంకటేశ్వర్లు గారికి అభినందనల వెల్లువ...




**భద్రాచలం: నవంబర్ 30 ,** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా లకావత్ వెంకటేశ్వర్లుని నియామకం చేసిన సందర్భంగా శుక్రవారం రోజు స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభినదన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ, లకావత్ వెంకటేశ్వర్లు గతంలో దిశ కమిటీ సభ్యులుగా, తదుపరి ఆత్మ కమిటీ చైర్మన్ గా, ప్రస్తుతం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదుగుతున్న, అందరితో సౌమ్యంగా ఉంటు, అందరి మనిషిగా ఉంటున్న ఎల్. వి. ముమ్ముందు మరిన్ని పదవులు అలంకరించాలని, భవిష్యత్తులో భద్రాచలం అభివృద్ధికి తోడ్పాటు అందిచాలని, ఈ యొక్క గౌరవం భద్రాద్రి పౌరులదరికి దక్కినట్లు భావిస్తున్నామని వక్తలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యశోద రాంబాబు, పాకాల దుర్గాప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డా.గోళ్ళ భూపతి రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజీ , కార్యదర్శి సాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, హరిశ్చంద్ర నాయక్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, పరిమి సోమశేఖర్, పల్లింటి దేశప్ప, సోమరౌతు శ్రీనివాస్, గాదె మాధవ రెడ్డి, ఎస్. కె. అజీమ్, చారుగుళ్ళ శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, కామిశెట్టి కృష్ణార్జునారావు రావు, చారుగుళ్ళ వెంకట నాగ భూషణం, కుంచాల రాజారాం, రఫి, పరిటాల విష్ణుమూర్తి, వీధుల రాంబాబు పూసం రవి కుమారి, బ్రహ్మారెడ్డి, సానికొమ్ము శంకర్ రెడ్డి, అన్నె రాంరెడ్డి, కొత్తా రామకృష్ణ, వెంకటేశ్వర రావు, మొతుకూరి వీరయ్య, భూషణ రావు, చలపతిరావు, బన్సీలాల్, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

## – లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ

**వికారాబాద్ జిల్లా నవంబర్ 30**
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఊరట లభించింది. లగచర్ల ఘటనలో ఆయనపై నమోదు చేసిన మూడు ఎఫ్ఐఆర్ లలో రెండింటిని హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల ఘటనలో తనపై బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ లో మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు శుక్రవారం నాడు తీర్పును వెల్లడించింది. దుద్యాల మండలంలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటును నిరసిస్తూ లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సహా ఇతర అధికారులపై గ్రామస్తులు ఈ నెల 11న దాడికి యత్నించారు. ఈ ఘటనలో కలెక్టర్ సహా ఇతర అధికారులను పోలీసులు రక్షించారు. కడా అధికారి వెంకట్ రెడ్డిపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన డీఎస్పీ సహా ఇతర అధికారులపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఏ 1 నిందితుడిగా బి. సురేశ్ ను పోలీసులు గుర్తించారు. లగచర్ల ఘటన రాజకీయ రంగు పులుముకుంది. కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటు కోసం గిరిజన రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోంది. ఎకరానికి రూ. 50 నుంచి 60 లక్షలు ధర పలికే భూములకు కేవలం రూ. 10 లక్షలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని





స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. ఫార్మా కంపెనీలకు భూములు ఇవ్వమని తెగేసి చెప్పిన గిరిజన రైతులు,

**– లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ**

లగచర్లలో ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. లగచర్లకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది. 580 మంది రైతుల నుంచి ఈ భూమిని సేకరించాలని 2024, ఆగస్టు 1న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది . ఈ నోటీఫికేషన్ ను ఉపసంహరించుకున్న ప్రభుత్వం. దుద్యాల మండలం లోని నాలుగు గ్రామాల పరిధిలో పార్మా క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే నిర్ణయం లో భాగంగా లగచర్లలో 632 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని ప్రభుత్వం భావించింది. అయితే 580 మంది రైతులు గిరిజనులు. వీరికి ఎకరం, అర ఎకరం భూమి మాత్రమే ఉంది. పార్మా కంపెనీలకు భూమిని ఇచ్చేందుకు స్థానిక రైతులు అంగీకరించడం లేదు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తమకు ఆరోగ్య సమస్యలు వస్తాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది కూడా భూములు ఇచ్చేందుకు అడ్డంకిగా మారడంతో భూసేకరణ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.

# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ప్రింట్ మీడియాకుమరియు ఎలక్ట్రిక్ మీడియా జర్నలిస్టులకు ప్రాణ రక్షణ




( **కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా** ): జిల్లాలోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ఎస్ సి ఎస్టీ కమిషన్కు జర్నలిస్ట్ శరత్ చంద్ జర్నలిస్టులకు ప్రాణ రక్షణ కల్పించాలని, దరఖాస్తు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై ఎవరైనా దాడి చేసిన కొట్టిన తిట్టిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 5.0000 వేల జరినామా లేదా ఐదేళ్ల కఠిన కారగార శిక్షకు హర్షులు అవుతారని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జర్నలిస్టులకు రూపొందించి అమ్ములు పరచాలి. అదేవిధంగా జర్నలిస్టులపై దాడులు వేధింపులు మరియు అక్రమ తప్పుడు కేసులు పెరుగుదలను ఎస్సీ ఎస్టీ కమిషనర్ దృష్టిలో ఉంచుకొని తక్షణమే ప్రతి ఒక్క జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చట్టాలను తీసుకురావాలని దుర్గం శరత్ చంద్ర కోరినారు. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా అక్రికేషన్ కార్డులు వ్యవస్థను మెరుగుపరచాలి. మీడియా రంగానికి ప్రత్యక పాలసీ రూపొందించి జర్నలిస్టుల భద్రత పత్రిక స్వేచ్ఛకు పూర్తి రక్షణ ఆరోగ్యం భద్రతకు సంబంధించిన భీమా పెన్షన్ అనేక జర్నలిస్టు లకు ప్రతి ఒక్క అవకాశాన్ని కల్పించాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగల రు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలోని ఆసిఫాబాద్ జిల్లాలోని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలను జారీ చేయగలరు. జారీ చేసి ప్రతి ఒక్క ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా జర్నలిస్టులకు న్యాయం చేయగలరని, కేసులు నమోదు చేయాలని , హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఎస్సీ ఎస్టీ కమిషనర్ స ఆఫీస్ లో దరఖాస్తూ చేసానని జీర్నలిస్ట్ శరత్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నీరు పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి...

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



**భద్రాద్రి కొత్తగూడెం: నవంబర్ 30**
పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

# పాముకాటు కు గురై.. చికిత్స పొందుతూ..



**పాపన్నపేట, నవంబర్ 29 మెదక్ టుడే న్యూస్:** పాముకాటు కు గురై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. పాపన్నపేట గ్రామానికి చెందిన పెద్ద కటికే నబీసాబ్ (36) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 23 న జీవాలను మెపడానికి వెళ్లగా గ్రామ శివారులో పాము కరిచింది. దీంతో ఆయన ఇంట్లో వారికి చెప్పాడు. వారు చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గురువారం సాయంత్రం గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి అన్న షాదుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# విధులయందు, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు




**(మెదక్ ప్రతినిధి)నవంబర్,29, మెదక్ టుడే న్యూస్:** శుక్రవారం మెదక్ పట్టణం మాయ గార్డెన్ లో బీసీ సంక్షేమ అధికారిగా మెదక్ జిల్లాలో పనిచేసే నేడు పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా




ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు. కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు. అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమొంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ కి టీఎన్జీవోస్, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగాసత్కరించారు. ఈపదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జాముల నాయక్ , మత్స్య శాఖ అధికారి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలగర గ్రామంలో ముమ్మరంగ సాగుతున్న దాన్యం కొనుగోలు





**విస్సన్నపేట :**
విస్సన్నపేట మండలం కలగర గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ముమ్మరంగా సాగుతున్న దాన్యం కొనుగోలు ఇప్పటివరకు 1250 టన్నులు కొనుగోలు చేశామని ఇంకా 150 టన్నులు రెడీగా ఉందని సకాలంలో రైతులకు నగదు సకాలంలో తమ తమ ఖాతాలో జమ అవుతుందనీ ఈ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని వ్యవసాయ శాఖా పరిశీలన అధికారి రామారావు తెలిపారు ఫెంగల్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వరి సాగు చేసిన రైతులు వరికోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలియజేసారు, కలగర పంచాయతీ పరిధిలోని కల్లాలలో ఆరబెట్టిన ధాన్యం రాశులను పై రైతులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం తడవకుండా పరదాలతో కప్పి ధాన్యాన్ని భద్రపరచుకోవాలని సూచించారు. రైతుల వద్ద ఉన్న ఆరబెట్టిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేస్తానని రైతులకు సిపిసి సిబ్బందిని ఎప్పటికప్పుడు అందుబాటులోనే ఉంటారని రైతులకు తెలియజేశారు, రైతు సేవ కేంద్రం వద్ద గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలను ఖండిస్తున్న

## ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వరంగల్ హన్మకొండ

**వరంగల్ :** బిఆర్‌యస్ అధికారం కోల్పోయి నిజామాబాద్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై మతిలేని చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిదికాదని బట్టకాల్చి మీద వేసే పద్ధతులు మానుకోవాలని ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగ హెచ్చరించారు మంచి మనుసున్న మహారాజులాంటి వారు, సౌమ్యుడిగా, నీతి నిజాయితీకి నిభద్దతకు నిలువెత్తు అద్దంలాంటి వారు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు. వారి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని మేము గత 40 సంవత్సరాల నుండి కలసి మెలసి పార్టీలో పనిచేసిన వారం కాబట్టి వారి క్రమశిక్షణ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల పక్షాణ వారి పోరాట పనితీరు గురించి మాకు తెలుసు అని కార్యకర్తలకు అండగా ఉంటూ ఎదిగిన కొద్ది ఒదగమని పద్ధతిలో పనిచేసే అధ్యక్షుడని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. మహాసముద్ర లాంటి కాంగ్రెస్ పార్టీ లో ఒక యన్‌యస్‌యుఐ విధ్యార్థిగా సామాన్య కార్యకర్త స్థాయి నుండి పనిచేసి అంచలంచలుగా ఎదిగిన యువ నాయకుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ గారు బడుగు బలహీనవర్గానికి చెందిన అతను టిపిసిసి అధ్యక్షుడిగా నిజామాబాద్ నుండి ఎదిగితే ఓర్వలేక జలసితో అక్కస్సుతో బలుపుతో పూర్తి నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని జీవన్ రెడ్డిని హెచ్చరించారు టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పసలేని నిరాదార ఆరోపణల ద్వారా వారి అధి నాయకుని ద్రుష్టిలో పడాలనే తాపత్రయంతో ఆరోపణలు చేయడం జీవన్ రెడ్డికి పరిపాటి గా మారింది. కెసిఆర్ కు కాపలా కుక్కలా ఉంటూ బాంచన్‌గిరి చేస్తూ, అలాగే బిఆర్‌స్ కళక్కకు అటెండర్‌గా సర్వ స్వపర్యాలు చేస్తూ సిగ్గులేని నీచ రాజకీయ నాయకుడిగా భూకబ్జదారుడిగా నిజామాబాద్ లో సుపరిచితుడు అని ఆయన చేసిన నిరాధారణమైన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదన్నారు. బలహీనవర్గ గౌడ సామాజిక వర్గం నుండి అంచలంచెలుగా తెలంగాణ లో ఎదిగి టిపిసిసి అధ్యక్షుడి హొదాలో ఉంటే చూసి ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలు జీవన్‌రెడ్డి చేస్తే మాలాంటి కరడుగట్టిన కాంగ్రేస్ వారలము చూస్తూ ఊరుకోమని అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై మరోసారి ఎవరైన నోరు జారితే తగిన గుణపాఠం తప్పదని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

# చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు



**కొలిమిగుండ్ల, నవంబర్ 29,:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం లోని నందవరం గ్రామంలో వెలిసి ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారిని రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు అర్చకులు కలిసి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మృతుని కుటుంబానికి 25 లక్షల పరిహారం చెల్లింపు...

**కొలిమిగుండ్ల, నవంబరు 29 :** కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో ఈ నెల 3 న ప్రమాదవశాత్తు సురేష్ ఆచారి అనే యువకుడు క్రషర్ లో పడి మృతి చెందాడు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తుండగా సురేష్ ఆచారి మృతి చెందడంతో స్పందించిన యాజమాన్యం మృతుని కుటుంబ సభ్యులకు 25 లక్షల రూపాయలను చెల్లించారు.
రాంకో సిమెంట్ ప్రతినిధులు యూనిట్ హెడ్ ఇన్చార్జి రెడ్డి నాగరాజు, అడ్మిన్ రామరాజు, సీనియర్ జిఎం రవికుమార్, అందరూ సంయుక్తంగా కలిసి బాధితులకు 25వేల రూపాయల చెక్కును అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను రాంకో సిమెంట్ ప్రతినిధులు ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# బైక్‌ను తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు బోల్తా.. తొమ్మిది మంది మృతి




**హైదరాబాద్:** మహారాష్ట్ర ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గోండియా జిల్లాలోని కొహ్మారా స్టేట్ హైవేపై శుక్రవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో 35 మంది ప్రయాణికులతో మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ చెందిన బస్సు నాగ్‌పూర్ నుంచి గోండియాకు వెళ్తోంది. ఖజ్రీ గ్రామ సమీపంలోకి రాగానే బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు క్రేన్ సాయంతో బోల్తా పడిన బస్సును తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

# సొంత గ్రామానికి షిండే.. మహాయుతి కీలక సమావేశం రద్దు



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మహాయుతి కూటమి కీలక సమావేశం శుక్రవారం జరుగాల్సి ఉంది. అయితే ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అనూహ్యంగా సతారా జిల్లాలోని తన గ్రామానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో మహాయుతి కూటమి కీలక సమావేశం రద్దైంది. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటులో అనిశ్చితి నెలకొన్నది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ నేత అజిత్ పవార్‌తో కలిసి శివసేనకు చెందిన షిండే ఢిల్లీ వెళ్లారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను వారు కలిశారు. మహాయుతి కూటమి నేతృత్వంలో మళ్లీ కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించారు. అంతా సానుకూలంగా ఉందని షిండే అన్నారు.కాగా, సీఎం పదవి రేస్‌లో దేవేంద్ర ఫడ్నవీస్ ముందున్నారు. అయితే మహాయుతి కూటమి ప్రభుత్వానికి ఎవరు సారథ్యం వహిస్తారు, క్యాబినెట్ బెర్త్‌ల పంపకంపై ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో వీటిపై చర్చించేందుకు శుక్రవారం ఉదయం ముంబైలో మహాయుతి కూటమి కీలక సమావేశం జరుగనున్నది. అయితే అనూహ్యంగా సతారా జిల్లాలోని తన గ్రామానికి షిండే వెళ్లారు. దీంతో మహాయుతి కూటమి కీలక సమావేశం రద్దయ్యింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై అనిశ్చితి కొనసాగుతున్నది.

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఏపీ డిప్యూటీ స్పీకర్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ దర్శన విరామ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రఘురామను ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 25 కంపార్టుమెంట్లలో వేచియున్నారు.
టోకెన్లు లేని భక్తులకు 13 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామి వారిని 56,952 మంది భక్తులు దర్శించుకోగా 21,714 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ రూ. 3.84 వచ్చిందన్నారు.

# న్యూజిలాండ్‌లో ఘనంగా దీక్షా దివస్



**హైదరాబాద్:** న్యూజిలాండ్‌లో ఘనంగా దీక్షా దివస్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన నేటితో 15 ఏండ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆక్లాండ్‌లో దీక్షా దివస్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ న్యూజిలాండ్ జగన్ రెడ్డి వొడ్నాల, ఇతర బీఆర్ఎస్ ఎన్నారై నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమం జరిగిన తీరు, ప్రత్యేక రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పాత్ర, కేసీఆర్ కృషిని గుర్తుచేసుకున్నారు.
ఈ దీక్షా దివస్‌లో ఎన్నారై బీఆర్ఎస్ న్యూజిలాండ్ అధ్యక్షుడు జగన్ రెడ్డి వొడ్నాల, జనరల్ సెక్రటరీ అరుణ్ ప్రకాశ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామారావు రాచకొండ, గౌరవ అధ్యక్షుడు నరసింహారావు ఎనగంటి, న్యూజి లా ండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు కళ్యాణ్ రావు కసుగంటి, సెక్రటరీ రామ్మో హన్ దంతాల, కర్ణాటక న్యూజిలాండ్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రకాశ్ బిరాదార్, నరసి ంహా రావు పుప్పాల, రవీందర్ బొద్దు, సునీల్ ఎర్రబెల్లి, ఆశుతోష్ వొడ్నాల, సాయి భూంపల్లి పాల్గొన్నారు.

# కాగడాల ర్యాలీలో అపశృతి.. 30 మందికి కాలిన గాయాలు

**భోపాల్:** కాగడాల ర్యాలీలో అపశృతి జరిగింది. ఊరేగింపు తర్వాత మండుతున్న కాగడాలను పట్టుకున్న వారు వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున మంటలు



ఎగసిపడ్డాయి. ఈ సంఘటనలో మహిళలు, పిల్లలతో సహా 30 మందికి కాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 2009 నవంబర్ 28న పోలీస్ అధికారి సీతారాం బాతం సహా ముగ్గురు వ్యక్తులను నిషేధిత స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) సభ్యులు హత్య చేశారు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురు వ్యక్తుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 28న నిర్వహిస్తారు.

# తెలంగాణ టెట్ అభ్యర్థులకు అప్డేట్

## డిసెంబర్ 26న హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్:** తెలంగాణ టెట్ దరఖాస్తుల స్వీకరణ ముగిసిన సంగతి తెలిసిందే. మొత్తం 2 లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి. అయితే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డిసెంబర్ 26 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. జనవరి 1, 2025వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. తెలంగాణ టెట్ హాల్ టికెట్లు 2024తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2024 దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ పరీక్ష కోసం మొత్తం 2,48,172 దరఖాస్తులు అందాయి. ఇందులోనూ పేపర్-1కు 71,655 అప్లికేషన్లు రాగా పేపర్-2కు 1,55,971 అందిన సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లుడిసెంబర్ 26వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ టెట్ హాల్ టికెట్లు 26 డిసెంబర్ 2024న విడుదలవుతాయి.వెబ్ సైట్ లోకి వెళ్లి వీటిని డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇక జనవరి 1, 2025వ తేదీ నుంచి ఎగ్జామ్స్ ప్రారంభమవుతాయి. జనవరి 20, 2025తో అన్ని పరీక్షలు ముగుస్తాయి. ఫిబ్రవరి 5వ తేదీన తుది ఫలితాలను ప్రకటిస్తారు.టెట్ హాల్ టికెట్లు ఇలా డౌన్లోడ్ చేసుకోండి:తెలంగాణ టెట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ముందుగా లేదా వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హోం పేజీలో కనిపించే ‘ 2024 ఆప్షన్ పై నొక్కాలి.రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాలి.సబ్మిట్ బటన్ పై నొక్కితే మీ హాల్ టికెట్ డిస్ ప్లే అవుతుంది.డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి హాల్ టికెట్ కాపీని పొందవచ్చు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలంటే హాల్ టికెట్ తప్పనిసరి.పరీక్షా విధానం :తెలంగాణ టెట్ పరీక్షల్లో రెండు పేపర్లు ఉంటాయి. మొత్తం150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఓసీ అభ్యర్థులకు-90 మార్కులు, బీసీలకు 75, మిగిలిన వారికి 60 మార్కులు వస్తే టెట్ ఉత్తీర్ణులుగా గుర్తిస్తారు. రిజర్వేషన్ల ఆధారంగా నిర్దేశిత మార్కులు




సాధించిన వారికి మాత్రమే డీఎస్సీ రాసేందుకు అవకాశం లభిస్తుంది. టెట్ పరీక్షల్లో వచ్చిన మార్కులకు డీఎస్సీ నియామకాల్లో 20 శాతం వెయిటేజ్ ఉంటుంది.
డీఎస్సీ నియాకంలో టెట్ స్కోర్ అత్యంక కీలకం.

# ప్రాణం తీసిన కరెంట్.. ఆ యువతికి పుట్టిన రోజే చివరి రోజైంది


**హైదరాబాద్:** సిద్ధిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని నాగపురి గ్రామానికి చెందిన మజ్జిగ నర్సింహులు, లావణ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరిది వ్యవసాయ కుటుంబం. వీరి పెద్ద కుమార్తె కావ్య (16) ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటుంది. పేద కుటుంబం కావడంతో బీడీలు చేస్తూ తల్లితండ్రులకు చేదోడువాదోడుగా ఉంటుంది. ఈ క్రమంలో కావ్య గురువారం ఇంటి ఆవరణలో ఉన్న సంపూ నుండి నీటిని తీయడానికి మోటర్ స్విచ్ ఆన్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురైంది. గట్టిగా అరుస్తూ అపస్మారక స్థితికి చేరి కింద పడిపోయింది. గమనించిన కావ్య చెల్లెలు అక్కను కాపాడేందుకు ప్రయత్నించగా.. ఆమెకు స్వల్పంగా షాక్ తగిలింది.వెంటనే కుటుంబ సభ్యులు వారిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు కావ్య అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంతోషంగా పుట్టినరోజు జరుపుకోవాల్సిన కూతురు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనతో నాగపురి గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.సంగారెడ్డిలో..ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై.. మనస్థాపం చెందిన ఓ కూలీ ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన



వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామానికి చెందిన నగేష్ (33) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి భార్య లలిత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య కూడా అప్పుడప్పుడు కూలీ పనులకు వెళ్తుంది. పనికి వెళ్తే కానీ కుటుంబాన్ని పోషించలేని పరిస్థితి.వీరి కష్టాలకు తోడు రూ. 4 లక్షల వరకు అప్పులు అయ్యాయి. ఎలాగోలా కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో నాలుగు రోజుల కిందట నగేష్ బైక్ మీద నుండి కింద పడడంతో గాయాలయ్యాయి. పనికి వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన నగేష్.. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. బయటకు వెళ్లిన భార్య వచ్చి చూసేసరికి వేలాడుతూ కన్పించాడు. ముగ్గురు పిల్లల భారం తనపై వదిలి భర్త చనిపోవడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఎస్పీ సూచనలు..తెలంగాణాలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. రహదారులపై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరమని, శీతాకాలంలో పరిమితవేగం సురక్షితమని సంగారెడ్డి ఎస్పీ రూపేష్ సూచించారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్మేస్తుంది. రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయి. ఈ సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.జాగ్రత్తలు.. 1.తక్కువ బీమ్‌పై హెడ్ లైట్లను సెట్ చేసుకోవడం మంచిది. హై- బీమ్ హెడ్ లైట్లను ఉపయోగించడం వలన పొగమంచు కాంతికి రిఫ్లెక్ట్ అవుతూ.. ప్రమాదాలకు దారి తీయవచ్చు. 2.పొగమంచు వాతావరణంలో డ్రైవింగ్ చేస్తున ్నప్పుడు చెవులు చురుకుగా పని చేయాలి. దట్టమైన పొగమంచు సమయంలో కళ్ళతో చూడలేని వాటిని చెవులతో పసిగట్టాలి. వాహనాల టైర్ల, హారన్ల శబ్దాలను విని దూరాన్ని అంచనా వేయగలగాలి. 3.పొగమంచులో రహదారిపై వెళ్తున్నప్పుడు వాహనాలు సరిగ్గా కనిపించవు. ఇతర డ్రైవర్లకు మనం ఎటువైపు వెళ్లాలనుకుంటున్నామో ఇండికేటర్ ద్వారా సూచిం చడం చాలా ముఖ్యం. 4.పొగమంచు ఉన్న సమయంలో డ్రైవింగ్‌లో సహనం కీలకం. వాహనాన్ని ఓవర్ టెక్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఎదుటి డ్రైవర్ ఏకాగ్రత దెబ్బతిని రోడ్డు ప్రమాదానికి కారణం కావచ్చు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

## ఈ రైళ్ల రాకపోకల్లో మార్పులు!



**హైదరాబాద్:** అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను రేపు (నవబంర్ 30)న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో రేపటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కులేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు.ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.ఆ రైళ్లు ఇవే..షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్టు ఎక్స్‌ప్రెస్హైదరాబాద్ - ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్గోరఖ్‌పూర్ - సికింద్రాబాద్ - గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రె స్హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్‌లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించనున్నాయి.ఈ రైళ్లకు హాల్టిం గ్..వి జయవాడ - సికింద్రాబాద్ - విజయవాడ శాత ́వాహన ఎక్స్‌ప్రెస్గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు ఎక్స్‌ప్రె స్హైదరాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రె స్సికి ంద్రాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - సికిం ద్రాబాద్ భాగ్యన గర్ ఎక్స్‌ప్రెస్సికింద్రాబాద్ - సిర్పూర్ కాగజ్‌నగర్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్గుంటూరు - సికి ంద్రాబాద్ - గుంటూరు గోల్కొండ హాల్టింగ్ ఇచ్చారు.

# బులియన్ దోబూచులాట.. భారీగా పెరిగిన బంగారం వెండి ధరలు..!

**హైదరాబాద్:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దోబూచులాడుతున్నాయి. ఒకరోజు ధర పెరిగితే, మరొక రోజు తగ్గుముఖం పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.700 వృద్ధితో రూ.79,400 పలికింది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా స్థానిక జ్యువెల్లరీల నుంచి తాజా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బంగారం ధర పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 పెరిగి రూ.79 వేలు పలికింది. గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.78,700 వద్ద స్థిర



పడింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,300 పలికింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ. 92,200 వద్ద నిలిచింది. గురువారం రూ.4,900 పతనమై రూ.90,900 లకు పరిమితమైంది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.602 వృద్ధి చెంది రూ.76,326లకు చేరుకున్నది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.1,049 పుంజుకుని రూ.89, 051లకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఔన్స్ ధర 20.60 డాలర్లు వృద్ధితో చేరుకున్నది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..